తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
శుక్రవారం
21 ఫిబ్రవరి 2025
Follow :



# నేర రహిత సమాజమే మన అంతిమ ధ్యేయం

**సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం.. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి**

**ఇసుక అక్రమ రవాణపై కఠినంగా వ్యవహరించాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** న్యాయం వైపు పనిచేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీసుశాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు, పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ కేసుల గురించి తెలుసుకుని వాటి పరిష్కారానికి పలువిలువైన సూచనలు ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ డిఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని, తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో 24 గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు. వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. సాంకేతిక ఆధారాలను, సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు.

నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



**జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ ఫిబ్రవరి 20 జనంసాక్షి :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం గట్టు మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి,ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, రుచి ఎలా ఉన్నదాని విద్యార్థులతో మాట్లాడి వివరంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం,వంట సామాగ్రి, కిచెన్ షెడ్, స్టాకు గదులు,స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన బియ్యం,రాగి, పప్పులు, షుగర్ ,బెల్లం,ఇతర సరుకుల నాణ్యతను,వాటి కాలపరిమితిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ రోజు మెనూ ప్రకారం ఏమి తయారు చేశారో వంట సిబ్బందిని ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన సమతుల్యమైన భోజనం అందేలా చూసుకోవాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించడంలో ఎలాంటి లోపం లేకుండా పాఠశాల యాజమాన్యం, వంట సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు,నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. వంటశాల ప్రదేశం, వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు లేదా ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే వాటిని స్వీకరించవద్దని స్పష్టం చేశారు. ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభ రాణి,తహశీల్దార్ సలీముద్దీన్, స్పెషల్ ఆఫీసర్స్ గోవిందయ్య, షకీలా భాను, సంగీత లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# డంప్ యార్డు ఎత్తి వేయాలని రిలే నిరహార దీక్షలు



**నర్సాపూర్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి)** నర్సాపూర్ బస్టాండ్ ఆవరణలో జేఏసీ నాయకులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు గురువారంతో నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సత్యం గౌడ్, నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే డంపు యార్డు ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు,అలాగే బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ మాట్లాడుతూ నర్సాపూర్ అటవీ ప్రాంతంలో డంపు యార్డు ఏర్పాటు చేయడం వల్ల అడవితో పాటు చుట్టు పక్కల 24 గ్రామాల చెరువులలోని నీరు కలుషితం అవుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పంబల్ల బిక్షపతి,బాల్ రెడ్డి,మొహమ్మద్ ,షేక్ హుస్సేన్ ,రాంచెందర్,జనార్ధన్ గౌడ్, కడారి నాగరాజు, చంద్ర శేఖర్ ,రాధా కిషన్ గౌడ్,సమీ ఉద్దీన్, బాబు,మున్ను, దుర్గేశ్, వినయ్, సద్దాం, మొహిస్,తదితరులు ఉన్నారు.

# రూ.4.50 కోట్ల విలువ గల పల్లాడియం కార్బన్ స్వాధీనం

**పోలీసుల అదుపులో అంతర్ రాష్ట్ర దొంగల ముఠా**

**పోలీసుల అదుపులో ఆరుగురు నేరస్తులు**

**మారుతి సుజుకి, ప్రోనెక్స్ కారు, 6 సెల్ ఫోన్లు సీజ్**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**




**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 20( జనం సాక్షి) :** గత కొన్ని సంవత్సరాలగా ఫార్మా కంపెనీలలో పల్లాడియం కార్బన్ దొంగతనానికి పాల్పడుతున్న సంగారెడ్డి జిల్లా సదాశివపేట, సిసియస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్ లో సుమారు 4.50 కోట్ల విలువ గల పల్లాడియం కార్బన్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సదాశివపేట పోలీసు స్టేషన్ పరిదిలో యావాపూర్ గ్రామంలో గల అరీన్ లైఫ్ సైన్సెస్ యూనిట్-3 కంపెనీలో జరిగిన పల్లాడియం కార్బన్ దొంగతనం గురించి అరీన్ లైఫ్ సైన్సెస్ సీనియర్ హెచ్ ఆర్ మేనేజర్ మజ్జి సూరప్పల నాయుడు ఫిర్యాదు మేరకు సదాశివపేట పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 58/2025 సెక్షన్ 331 (4), 305 బి.యన్.యస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.




సంగారెడీ జిల్లా సిసియస్, సదాశివపేట పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు ప్రారంభించగా నూతన సాంకేతికత, టెక్నికల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా చేసుకొని ఈనెల 19న మద్దికుంట చౌరస్తాలో ఆరుగురు నేరస్థులను పట్టుకొని, వారి వద్ద నుండి దొంగిలించబడిన 96 కిలోలా పల్లాడియం కార్బన్ ను స్వాధీనపరుచుకోవడం జరిగిందన్నారు. నిందితులు ఎ 1 గా నంద్యాల జిల్లా మహానంది మండలం మసీద్‌పురం 9లో...

# అగ్నిప్రమాద సంఘటనా స్థలాన్ని సందర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి,ఫిబ్రవరి20(జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలాజీనగర్‌లో అగ్ని ప్రమాదానికి గురైన ఫర్నీచర్ షోరూమ్, కార్పెంటర్ కారానాలను మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం సందర్శించారు. అగ్నిప్రమాద బాధితుడు జీవన్‌రావును పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వ పరంగా వచ్చే నష్టపరిహారం కోసం కృషి చేస్తామని జీవన్ రావుకు మనో ధైర్యాన్ని కలిగించారు.అండగా ఉంటామని హామీ ఇచ్చారు.విపత్తు బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. వ్యాపారస్తులు ఖచ్చితంగా భీమాకలిగి వుండా లని,ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నష్ట పరిహారం లభిస్తుందని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటిశ్రీధర్, నందిమల్లఅశోక్,ప్రేమ్‌నాథ్ రెడ్డి ,జోహెబ్ హుస్సేన్,చిట్యాల రాము, ప్రేమ్‌కుమార్, గ్రీన్‌యార్డ్ యూసఫ్, మునేశ్వర్, శివలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి అద్దాలు పంపిణీ

**వాకిటి శ్రీహరి సేవా సమితి**

**కృష్ణ,ఫిబ్రవరి 20(జనంసాక్షి):** మండలం కున్సి గ్రామంలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యం తో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి పంపిణీ చేశారు. క్రిష్ణ మండలం కున్సి గ్రామంలో వాకిటి శ్రీహరి సేవాసమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 50 మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటిశస్త్ర చికిత్స లు పూర్తి చేశారు. తిరిగి కున్సి చేరుకున్న వారికి గురువారం ఉచిత కంటి అద్దాలు, మందులు,పండ్లు,బ్రెడ్లుఉచితంగా పంపిణీ చేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. భవి ష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్ర మాలు చేపడుతున్న శ్రీహరి సేవా సమితి కి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, ఎ.రవికుమార్, అంజప్ప, నూరుద్దీన్, షేక్ సర్ఫరాజ్, బోయ నరసింహ, సురేష్, శ్రీనివాసులు, రవికుమార్ వ్యవస్థాపకులు, వాకిటి శ్రీహరి సేవాసమితి, తదితరులు పాల్గొన్నారు.




# జాబ్‌కార్డులో ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలి

**జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** జాబ్‌కార్డులు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధి హామీ పథకం కిందపని కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం గట్టు మండలంలోని మండల మహిళా సమాఖ్య భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. జాబ్‌కార్డు సృష్టి, డేటా ఎంట్రీ వివరాలను, రిజిస్టర్ లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చర్చించి, ఉపాధి హామీ పనుల అమలుపై స్పష్టమైన సూచనలు అంది ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణ వర్గాల అభివృద్ధికి,వారికి అవసరమైన జీవనోపాధి భద్రత, సామాజిక రక్షణ మరియు సాధికారత కల్పించడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పని చేస్తుందని తెలిపారు. వ్యవసాయ



పనులు పూర్తవుతున్న నేపథ్యంలో, ఉపాధిహామీ పనుల ద్వారా మరిన్ని గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీలో ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ప్రతి కుటుంబానికి జాబ్‌కార్డు ఉండేలా చర్యలు తీసుకుని,వారు పని కోసం డిమాండ్ చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు.ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధిహామీ పనులు పారదర్శకంగా సాగేందుకు ప్రతి పనికి సంబంధించి మెజర్‌మెంట్ బుక్ పూర్తిగా స్పష్టంగా ఉండాలని, పనుల కొలతలు, వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. అన్ని రిజిస్టర్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, ఎటు వంటి అవకతవకలకు తావులేకుండా పనులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో క్రింద చేపడుతున్న పనుల వివరాలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏపీవోలు,ఈసీ,ఫీల్డ్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండి పనుల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీఓచెన్నయ్య, ఏపీఓస్వామి, టెక్నికల్‌అసిస్టెంట్స్, ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# తల్పునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల అవేర్నెస్ ప్రోగ్రాం



**రేవల్లి, ఫిబ్రవరి20(జనంసాక్షి):** రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో మొదటి విడతగా అర్హులైన 98 లబ్ధిదారులకు ఇంది రమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. అబ్ధిదారులు ఎంచుకున్న స్థలంలో నిర్మాణం చేపట్టాలి. గ్రామ కార్యదర్శి నుంచి యాప్ ద్వారా అనుమతి పొందాలని పూర్తిగా ఇల్లు లేని వారు అర్హులని, విడతలవారిగా నిధులు మంజూరు అవుతాయని,దళారులను నమ్మి మోసపోవద్దని,హౌసింగ్ ప్రాజెక్టింగ్ డైరెక్టర్ జి.పర్వతాలు అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ నర్సింహరెడ్డి, ఎంపిడీఓవిజయ్‌కుమార్, ఏఈ వెంకట్‌రాములు, గ్రామ పంచాయతీ సెక్రటరీరమేష్, ఉమ్మడి గోపాల్‌పేట్ మండల మాజీవైస్ఎంపీపీ ఎక్కేవెంకటేష్, గ్రామ ఇంది రమ్మ కమిటీమెంబర్లు టి.యాదయ్య,ఎం.పెద్దకుర్మతిరెడ్డి,యు.లలి త, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పంటకుత సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు

**జిల్లావ్యవసాయ అధికారి వినయ్‌కుమార్ : ఏవో రాజశేఖర్**

**చిలప్‌చేడ్ ఫిబ్రవరి (జనంసాక్షి):** చిలప్‌చేడ్ మండలంలోని శిలాంపల్లి చిట్కుల్ రైతువేదికల్లో రైతులకు పంట కొత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమా లు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మానికి స్పెషల్ ఆఫీసర్గా జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్‌కుమార్ విచ్చేశా రు.రైతులు పూర్తిగా పక్వానికి వచ్చిన పంటను మాత్రమే కోతలు జరపా లని,కోత సమయంలో హర్వెస్టర్ ఆర్పి ఎం 18-20 లేదా ఆపైన ఉండేలాగా చూసుకోవాలని, బ్లోవర్ ఆన్‌లో ఉంచితే తాలు,చెత్త వంటి పదార్థాలు ధాన్యం నుండి వేరుచేయవచ్చని,తర్వాత ధాన్యాన్ని సరిగ్గా ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకునిరావడం వల్ల కొనుగోలు కేంద్రా లు నుండి నాణ్యత కలిగిన ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించడానికి వీలవుతుంది జిల్లా వ్యవసాయ అధికారి వివరించడం





జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, వ్యవ సాయ విస్తరణ అధికారులు కృష్ణవేణి ,దివ్యశ్రీ,వివిధగ్రామాల రైతులు పాల్గొ న్నారు

# మహాకుంభమేళాలో స్నానం ఆచరించిన బిఆర్ఎస్ నాయకులు



**కృష్ణ, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** 144 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే మహాకుంభమేళాలో పవిత్ర గంగా,యమున,సరస్వతి (త్రివేణి సంగమం) లో మూడు నదులు ఒకే దగ్గర కలిసి ప్రాంతం పవిత్ర మహా కుంభ మేళా ప్రయాగ్‌రాజ్‌లో గురువారం కృష్ణా మండల బిఆర్ఎస్ నాయకులు పవిత్ర గంగా స్నానం ఆచరించారు. అంతరం మండల బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ కుంభమేళాలో గంగా స్నానం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అలాగే తమ జీవితం ధన్యం అయిందని అన్నారు. ఈ యాత్రలో డా.సోమ్‌నాథ్‌గౌడ్ మల్రెడ్డి సురేష్, వెంకట్‌రెడ్డి, బాసన్‌గౌడ, రవి, భీమ్, మణి, తయ్యప్ప ,మహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయసలహాలకు సంప్రదించండి



**మల్దకల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జోగులాంబ గద్వాల్ ప్యారా లీగల్ జిల్లా న్యాయవాదిగా డి.లక్ష్మన్న కొనసాగుతున్నారు.జిల్లాలోని ప్రజలందరూ ఉచిత న్యాయసలహాలకై సంప్రదించాలని న్యాయవాది డి.లక్ష్మన్న కోరారు. ఉచిత న్యాయ సలహాల కోసం 9392326525 ఫోన్ నెంబ ర్కు సంప్రదించగలరని ఆయన కోరారు.

# వనదుర్గమ్మను దర్శించుకున్న ఆకాష్‌పూరి



**పాపన్నపేట, ఫిబ్రవరి 20(జనంసాక్షి):**తెలుగు చలన చిత్ర నటుడు,హీరో ఆకాష్‌పూరి గురువారం ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేకపూజలు చేసివారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది శాలువాతో సత్కరించారు.

# సుమంత్ ఆత్మహత్య?

**వొక్సన్ యూనివర్సిటీలో ఫాకల్టీ మృతిపై అనుమానాలు**

**కాళ్లు నేలపై ఉండడంతో అనుమానాలు**



**మునిపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్‌లో గల వొక్సన్ యూనివర్సిటీలో బుధవారం వెలుగు చుసిన ప్రొఫెసర్ సుమ ంత్‌కుమార్ మృతిపై అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి.ఇతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేక ఎవరైనా చంపి ఫ్యాన్‌కు వేలాడ దీశారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సుమంత్ కుమార్ ఆత్మ హత్యకు పాల్పడేంత పిరికివాడు కాద ని,మానసికంగా దృఢ మైన వ్యక్తి అని అతని గురించి బాగా తెలిసినవారు తెలిపారు.ఉరితాడు మెడకుగాకుండా మృతుడి దవడకు కట్టివుంది. కాళ్ళు నేలకు అని ఉన్నాయి. ఉరివేసుకుంటే చనిపోయిన వ్యక్తి నాలుక బయటకు వస్తుం ది.అలాంటి ఆనవాళ్లు కనపడకపోవడంతో హత్య చేసి ఉంటారని అను మానాలు బలపడుతున్నాయి. సుమంత్ గది తాళాన్ని మాస్టర్‌కీతో బయటి నుంచి ఓపెన్ చేశారు. అయితే లోపలి నుంచి తాళం వేసుకు న్నాడా? లేక బయట నుంచి తాళం వేశారా అన్నది సస్పెన్స్.గతంలో కంకోల్‌కు చెందిన సంగమేష్ వోక్సన్ యూనివర్సిటీలో చనిపోతే అతని మృతదేహాన్ని మాయం చేశారు. సుమంత్‌ని కూడా మాయం చేసే వారేమో కాని కుదరలేదు. బుధవారం స్థానిక విలేకరులు వార్త కవరేజ్ కి వెళ్లాడనికి ప్రయత్నించగా గేట్ వద్ద సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏది ఏమైనా సుమంత్ కుమార్ మృతి చర్చనీయంశంగా మారింది

# కళ్యాణ కాంతులు..!

## కమనీయం శివపార్వతుల కల్యాణం

**కల్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులు**
**ముగిసిన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర ఆశ్రమ ఉత్సవాలు**
**శివయోగి శివాచార్య మహాస్వామి కి తులాభారం**



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 20( జనంసాక్షి):** సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవం పురస్కరించుకొని 13 ఫిబ్రవరి నుండి 20 ఫిబ్రవరి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఇందులో భాగంగా చివరి రోజు గురువారం ఆదిదంపతులైనటువంటి శివ పార్వతుల, శ్రీకోటి భువనేశ్వరి శ్రీకోటి బిల్వ లింగేశ్వర కళ్యాణం మహోత్సవం కమనీయం రమణీయం కొనసాగింది.కళ్యాణ మహోత్సవంలో భాగంగా శాస్త్రముగా ఉత్సవ విగ్రహాలకు మంగళ వాయిద్యాలతో నదిస్నానం ఆచరింప చేసి శ్రీ బడంపేట రాచరాయ స్వామి దేవస్థానం వారు సమర్పించిన పట్టు వస్త్రములతో అలంకరించి కళ్యాణ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆశ్రమ పీఠాధిపతి షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివచార్య మహాస్వామి తెలిపారు. అదేవిధంగా ప్రతిఏటా పార్వతీ పరమేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. లోకమంతా సుభిక్షంగా ఉండాలి, సస్యశ్యామలమైనటువంటి పంటలతో లోకమంతా విరాజిల్లాలని ఆదిదంపతులు అయినటువంటి పార్వతి పరమేశ్వరుల ఆశీస్సులు అందరి పైన ఉండాలని పూజ్య గురువర్యులు మంగళ ఆశీస్సులు అందజేశారు. ఉత్సవాలలో భాగంగా శివయోగి శివాచార్య మహాస్వామికి తంగడపల్లి గ్రామస్తులు తులాభార కార్యక్రమం నిర్వహించారు. మహంతయ్యస్వామి జరిపించిన శివపార్వ





తుల కళ్యాణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంది.తదుపరి తంగడపల్లి గ్రామం భక్తులు ఈనాటి అన్న ప్రసాదము మరియు అప్ప గారికి తులాభార కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నదాన ప్రసాదం తంగడపల్లి గ్రామ భక్తులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కొట్టురేశ్వర మహస్వామి, సాంబయ్య తాత, డాక్టర్ మహాంతయ్య స్వామి బక్కయ్య స్వామి, జంగం మహేష్ స్వామి, మడి వాలయ్య స్వామి, విజయ్ స్వామి, బడంపేట దేవస్థానం అర్చకులు, వివిధ గ్రామాల అర్చక స్వాములు ,వివిధ గ్రామాల భక్తులు మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతి పరమేశ్వరులకు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుని మంగళహారతి మహా ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియ జేశారు.

### జూరాల కాలువ నుండి చివరి

# ఆయకట్టుకు సాగునీరు అందించాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్‌రెడ్డి



**వీపనగండ్ల ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లా రం గ్రామంలో రైతు సంఘం జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘంజిల్లా అధ్య క్షులు డి. బాల్ రెడ్డి మాట్లాడుతూ పక్క రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి వీపనగండ్ల, చిన్నంబావి ఉమ్మడి మండల పరిధిలోని రైతులకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు అందించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరి పంటకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం వడ్లు పండించిన రైతుల అకౌంట్ లో క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ జమ చేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. రైతులు చాలామంది అధిక పెట్టుబడితో సన్న రకం వడ్లు పండించినట్లు తెలిపారు.కానీ రైతులకు ఇప్పటివరకు కొనుగోలు చేసిన ప్రారంభంలో 10 శాతం రైతులకు మాత్రమే వరి బోనస్ డబ్బులు ఇవ్వడం,90 శాతం రైతులకు ఇప్పటి వరకు వరి బోనస్ డబ్బులు రాక ఆందోళన గురవుతున్నారు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రతి రైతుకు, వరి బోనస్ డబ్బులు రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ కూడా 45 శాతం రైతులకు ఇప్పటికీ రుణమాఫీ కాలేదని దీనివలన రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఉన్నారు. రైతు భరోసా మూడు ఎకరాల వరకు జమ చేశామని చెబుతున్న ప్రభుత్వం ఇంకా చాలామంది రైతులు అకౌంట్లు జమ చేయలేదని వెంటనే రైతు భరోసా డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. కృష్ణయ్య, సిపిఎం మండల నాయకులు వి. కృష్ణయ్య, బాల గౌడ్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి.తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్న డిఎన్ఆర్

### 10 లక్షల సొంత నిధులతో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు : డిఎన్ఆర్ బాటలోనే పయనిస్తాం అంటున్న యువత



**ఉర్కొండ ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి (డిఎన్ఆర్) బాటలోనే పయనిస్తామని, మిరే మాకు ఆదర్శమని ఐఎన్ టియుసి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని ఊరుకొండ పేట, ఠాగూర్ తండా, ఇప్పపహాడ్ , గుండ్ల గుంటపల్లి, నర్సంపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిఖిల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన స్వంత నిధులతో 13 గ్రామాలలో 10 లక్షల రూపాయలతో హైమాస్ట్ లైట్స ఏర్పాటు చేసి ఐదు గ్రామాలలో ప్రారంభించారు. నాయకులకు ఆదర్శంగా నిలుస్తూ భావితరాలకు ఒక మంచి నాయకుడిగా నిస్వార్థంగా తన స్వంత నిధులతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నా నిఖిల్ రెడ్డి ని చూస్తుంటే ఇలాంటి నాయకుడు నేటి సమాజానికి అవసరమని, భవిష్యత్తులో మా గ్రామానికి మరింతా తోడ్పాటును ఇవ్వాలని కోరుతున్నామనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, సేవదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్య, యువజన విభాగం జిల్లా కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ మండల నాయకులు కైసర్, మాసుం , మనోహర్ రెడ్డి, వహీద్, దార రాజు, కంఠం రాములు, రఫీఖ్, గ్రామస్థులు సీనియర్ నాయకులు ఆంజయ్య గౌడ్, మల్లేష్, జంగయ్య గౌడ్, బాలరాజు గౌడ్, పర్వతాలు, కృష్ణయ్య, చందు, నాగస్వామి, ఉశన్న, సత్యం గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.7.50 కోట్లతో ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం



**స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్ణీకరెడ్డి**

**నారాయణపేట,జిల్లాబ్యూరో(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా రోడ్డురవాణసంస్థ నూతన కార్యలయాభవన సముదాయాన్ని రూ.7.50 కోట్లతో త్వరలోనే నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్ణీకరెడ్డి స్పష్టం చేశారు.గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని లోకాయపల్లి లక్ష్మమ్మకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం చేపట్టే ప్రభుత్వ 5ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. యాద్గీర్‌రోడ్‌లోని ఆర్టీఓ కార్యాలయాన్ని నెల రోజుల్లో ఇక్కడికి సిఫ్ట్ చేయాలని ఆర్టీఏ మేఘాగాంధీకి ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం నెల రోజుల్లో ట్రాక్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం తాత్కాలిక షెడ్యూల్ ఏర్పాటు చేసి సేవలను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. త్వరలోనే టెండర్లు పూర్తి అయి పనులు వేగవంతంగా అవుతాయన్నారు.ఆర్టీఏ కార్యాలయం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు.అపక్కనే ఉన్న స్థలంపై ఎమ్మెల్యే అరాతీశారు.బైరంకొండ శివారు వరకు ప్రభుత్వ భూములు దాదాపు 92 ఎకరాల వరకు ఉంటాయని ఎక్లాస్‌పూర్ వాసులు ఎమ్మెల్యేకు తెలియజేశారు.గతంలో ఇక్కడే 50 ఎకరాలు సైనిక్‌స్కూల్ కోసం ప్రతిపాదనలు పంపించారని, రెండు ఎకరాలు ఎక్సైజ్‌శాఖ కార్యాలయానికి భూమి కెటాయించేందుకు గ్రామ పంచాయితీలో తీర్మాణాలు చేసినల్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు .నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆగ్రామస్థులను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ చైర్మన్ ఆర్‌శివారెడ్డి, ఆర్టీఏ జిల్లా మెంబర్ పోషల్ రాజేశ్‌కుమార్, జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షులు కాంతుకుమార్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రవికుమార్‌చారీ, రాజురెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

క్రీడా దుస్తులను పంపిణీ చేసిన ద్యాపనిఖిల్ రెడ్డి



**ఉర్కొండ ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని మాధారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైనా కబడ్డీ క్రీడాకారులను గురువారం మండల కేంద్రంలో క్రీడా దుస్తులను ఆయన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో బాగా రాణించాలని ఈ ప్రాంతానికి మన జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా నేడు క్రీడలకు ఉన్న ప్రాధాన్యత మరి దేనికి లేదని, అందుకు నేటి యువతీ యువకులు, చిన్నారులు క్రీడల్లో బాగా రాణించి తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ జీవితాలను ఉన్న స్థాయికి చేరుకునే విధంగా లక్ష్యం నేర్పరచుకొని ముందుకు వెళ్లాలని కోరారు. వారి వెంట మాజీ సర్పంచ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రమణ, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, నాయకులు వహీద్, రవి వాల్మీకి, కంఠం రాములు, భాస్కర్, దార రాజు, దయాకర్, శ్రీశైలం వ్యాయమ ఉపాద్యాయులు ఉన్నారు.

# సరితకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలీమ్, పరుశరాముడు, శ్రీనాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బాబా తదితరులు సరిత తిరుపతయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**పాపన్నపేట,ఫిబ్రవరి 20(జనంసాక్షి):** మహాశివరాత్రి జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ ఏడుపాయలలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు.గురువారం జాతర నిర్వహణ పనులను పరిశీలించారు.వనదుర్గా ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఇనుప గేటును పరిశీలించారు.సిబ్బందితో కలిసి పనులను పరిశీలించి పోలిసి సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఎస్పీ వెంట మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్,రూరల్ సిఐ రాజశేఖర్,పాపన్నపేట,కొల్చారం ఎస్ఐలు శ్రీనివాస్ గౌడ్,గౌస్,తదితరులు ఉన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** విద్యార్థులకు సమాజాన్ని సరియైన మార్గంలో ముందుకు తీసుకువెళ్లడంలో ఉపాధ్యాయుల కృషి ఆనిర్వచనమైనదని ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శ్రీరంగాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులను చక్కగా బోధించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయుడిగా రజిత ఎంఈఓగా తేజస్విని దీపిక కలెక్టర్గా కౌసర్ 22మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమపాత్రను పోషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# రెండో విడత దళితబంధు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**చారకొండ, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన చారకొండ మండలం రెండవవిడత దళితబంధు పథకం కింద నియమితులైన మండలంలోని జేపల్లి. జూపల్లి, గోకారం, చంద్రాయన్‌పల్లి ,శేరి అప్పారెడ్డిపల్లి దళితబందు లబ్దిదారులకు నిధులు మంజూరు చేయాలని గురువారం హైదరాబాద్ లోని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో మండల దళిత బంధు సాధన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మండలం లోని పలు గ్రామాల్లో రెండో విడత దళితబంధు పథకం కింద ఎంపికైనా 279మందికి యూనిట్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని అడగ డంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ తో పాటు ఎస్సీ కార్పోరేషన్ ఈడీతో మాట్లాడి దళితబంధు యూనిట్లు మంజూరు చేసేవిధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని మండల దళిత సాధన కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన వారిలో రమేష్ మల్లేష్, వెంకటేష్ ఓంకార్, మధు, ఆశోక్, శారద, అనిత, దాసు, రవికుమార్ ఉన్నారు.

# కొన్నూరు గ్రామంలో చికెన్ దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** జిల్లాలోని మదనాపురం మండలంలోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో కోళ్లు అంతుచిక్కని వ్యాధితో మృత్యువాత పడిన నేపథ్యంలో సమీప ప్రాంతాల్లో చికెన్ అమ్మకాలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి మదనాపురం మండల పరిధిలోని కొన్నూరు శివారులోని పౌల్ట్రీఫామ్‌ను పరిశీలించారు. కోళ్ళుఏ విధంగా మృత్యువాత పడ్డాయి అనే విషయంపై జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిని, సంబంధిత కోళ్ల ఫారం యజమానిని ఆరాతీశారు. ఇటీవల బయటకి ఏమైనా కోళ్లు అమ్మారా అని ప్రశ్నించగా, ఎవరికి అమ్మలేదని చనిపోయిన వాటన్నిటినీ ఫామ్ సమీపంలోనే పూడ్చి వేసినట్లు యజమాని బదులిచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్నూరు గ్రామంలోగాని, సమీపంలో ఉన్న చికెన్ దుకాణాలను తెరవనీయవద్దని, ఎవరైనా అమ్మకాలు జరిపితే వెంటనే బైండోవర్‌చేసి, చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు ఆదేశించారు. ఎవరూ చికెన్ అమ్మడానికి వీల్లేదని ఆదేశించారు. సమీపంలోని ఇతర పౌల్ట్రీ ఫారంలను సైతం పశుసంవర్ధక శాఖ అధికారులు సందర్శించి పరిస్థితు లనుపర్యవేక్షించాలన్నారు. ఏదైనా ఫామ్‌లో కోళ్లకు అనుమానాస్పదలక్షణాలు కనిపిస్తే స్టాక్ బయటికి వెళ్లకుండా ఆపివేయాలని ఆదేశించారు.కొన్నూరు సంఘటనపై శాంపిల్స్ విబిఆర్ఐ కి పరీక్షల కోసం పంపినట్లు తెలిపారు. ల్యాబ్ నుంచి రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కారణాలు ఏంటి అనే వివరాలు తెలుస్తా యని చెప్పారు. కొన్నూరు పౌల్ట్రీఫార్మ్ ఘటనపై కోడి పిల్లలు సరఫరా చేసిన సంబంధిత కంపెనీ ప్రతినిధులను పిలిపించి విచారణ చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొన్నూరు గ్రామంలో పర్యటించి చికెన్ దుకాణాలను తనిఖీ చేశారు. చికెన్ అమ్మడానికి వీల్లేదని దుకాణదారులకు తెలియజేయాలని సూచించారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# కమలాయపల్లి గ్రామాన్ని సందర్శించిన మద్దూర్ ఎస్ఐ షేక్‌మహబూబ్



**చేర్యాల ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ సూచించారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దుగ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.బి.ఎస్.కే ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు

**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కే) ఎం హెచ్ టి-2,4 టీంల ఆధ్వర్యంలో గురువారం వనపర్తి మండలపరిధిలో గల చిట్యాల, నాగవరం ఎం.జె.పిలు,జడ్పీ.హెచ్. ఎస్, మైనార్టీ స్కూల్‌లలో 6,7,8,9తరగతులు చదువుతున్న 100 మంది విద్యార్థులను వనపర్తి జిల్లాఆసుపత్రికి తీసుకువచ్చి కంటిపరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, ఆర్.బి.ఎస్.కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పరిమళలు హాజరైనారు.ఈకార్యక్రమంలో కంటివైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్,ఆర్.బి.ఎస్.కే ఎం. హెచ్.టి 2,4 టీంల సిబ్బంది డాక్టర్.స్వప్న,డాక్టర్ రఘు, డాక్టర్, మతిన్, ఫార్మసిస్టులు శ్రీవిద్య, ఫైజాశబ్నం,పీ.ఎం.వో మురళి, ఏ.ఎన్.ఎం లు లక్ష్మి,విజయ తదితరులు ఉన్నారు.



# బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటుచేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి**
**భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా చూడాలి**
**డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్**

**ఝరాసంగం, ఫిబ్రవరి 20(జనం సాక్షి):** అష్ట తీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం సంగమేశ్వర స్వామిని గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 23 నుంచి మహాశివరాత్రి నవాహ్నిక బ్రహ్మోత్సవాలకు అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు.గత పది సంవత్సరాలనుండి బ్రహ్మాండంగా ఉత్సవాలు జరుగుతున్నాయని ప్రతి సంవత్సరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రివ్వు జరిగేదని ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది రివ్యూ జరగలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఇంచార్జి మంత్రి,జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని భక్తులకు సౌకర్యాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలనీ, భక్తులకు ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని పనిచేయాలాన్నారు. కేతకీ బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాలే కాకుండా మహరాష్ట్ర, కర్ణాటక, ఇతర రాష్ట్రల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్నిరకాలుగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఉత్సవాలు బ్రహ్మాండంగా జరిగేలా చూడాలని,ప్రస్తుతం ఆలయం వద్ద



ఏర్పాట్లు అంతంత మాత్రమే ఉన్నాయని వాటిని పరిశీలించి ఇంకా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలనీ వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేపట్టి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే ప్రధాన రోడ్డు మార్గాలను మరమ్మత్తులు, మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు, భారీ భద్రతను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ భక్తుల కొరకు ప్రత్యేక భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం మంచినీటి సౌకర్యం, చలువ పందిళ్లు, ప్రత్యేక స్నానపు గదులు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాట్లు చేసి ఆలయ పరిశుభ్రత కొరకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఏడాకులపల్లి మాజీ సర్పంచ్ మాణిక్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పు అందజేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):**



ప్రతీ ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటర్ స్లిప్) అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాల యంలో హవేలి ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక గురువారం కలెక్టర్ ను కలిశారు. హవేలీ ఘన్పూర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ ఔరంగాబాద్ లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 428 లో జిల్లా కలెక్టర్ తన ఓటు హక్కుకు సంబంధించిన ఓటర్ స్లిప్ ను సంబంధిత తాసిల్దార్ ద్వారా తీసుకోవడం జరిగింది.జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తరువాత రిపోర్టు సమర్పించాలని సంబంధిత అధికారులు, తహసీల్దర్‌లను ఆదేశించారు. షె డ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు . ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మరియు ఉపద్యాయులు , తమ ఓటు హక్కును ఈనెల 27వ తారీఖున తమ తమ పోలింగ్ కేంద్రాలలో వినియోగించుకోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (జనం సాక్షి):**
వైద్యులు అందుబాటులో ఉండాలి.రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్రు రాజ్ అన్నారు. మెదక్ జిల్లాలోని చేగుంట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్ ల తోను, రోగులతో మాట్లాడారు. ఈ





సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కు మెరుగైన వైద్యం అందించాలనిఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటు లో ఉండాలన్నారు. డాక్టర్ తో వివిధ రకాల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది, తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై దిశా నిర్దేశం

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి (జనంసాక్షి):** జిల్లాలోని కొల్చారం మండలం పోతంశెట్టి గ్రామంలో టీ జంక్షన్ వద్ద టీచర్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నర్సాపూర్ నియోజకవర్గ ప్రబారిలైన సులోచన ,పద్మావతి రెడ్డి, మండల అధ్యక్షుడు హరీష్ ఆధ్వర్యంలో మండల ఎమ్మె ల్సీ ఇన్చార్జిల సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దిశానిర్దేశం చేయడం జరిగింది. రేపుమెదక్లో జరగబోయే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమావేశాన్ని గ్రాడ్యుయేట్ టీచర్లపాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మండల సీనియర్ నాయకులు ఇన్చార్జిలు పాల్గొన్నారు.



# అలియాబేగం కుటుంబానికి అండగా ఉంటాం

**జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**మునిపల్లి ఫిబ్రవరి 20( జనం సాక్షి):** మృతురాలు ఆలియా బేగం కుటుం బానికి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. గురువారం మృతురాలు అలియా బేగం కుటుంబాన్ని ఆయన పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న మునిపల్లి మండలం అంతారం మహ్మద్ ఇస్మాయిల్, కొల్లూరి వీరా రెడ్డి, విజయ్ రెడ్డిల మధ్య జరిగిన గొడవలో విడిపించడానికి అడ్డుగా వెళ్ళిన ఇస్మాయిల్ కూతురు ఆలియాబేగం ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ మరణించడం జరిగిందన్నారు. ఆమె అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని, ఆమె మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు.



# ధన రాజకీయాలను ఓడించాలి

**టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్‌కుమార్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ధన రాజకీయాలను ఓడించాలని, ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన ఉన్న తనను గెలిపించాలని కరీంనగర్ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ అన్నారు.గురువారం మెదక్ జిల్లా లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం లో భాగంగా మెదక్ లో నిర్వహించిన సమావేశం లో అయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ విద్యా వ్యాపారులు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారి వల్ల ఉపాధ్యాయులకు,ప్రభుత్వ విద్యారంగానికి ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రశ్నించారు.కార్పొరేట్ వారిని గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలను మూసివేసే విధానాలకు మద్దతు తెలుపుతారని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉపాధ్యాయులకు ఏ విధంగా న్యాయం చేస్తారన్నారు. 35 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జేఏసీ చెర్మెన్ గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉపాధ్యాయ రంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింప చేయడంలో శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. సిపిఎస్ రద్దు గురించి మండలిలో ప్రశ్నించే గొంతుక అవుతానని సిపిఎస్ సాధించేవరకు నిరంతర పోరాటం చేస్తానని తెలిపారు.. ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని తెలిపారు .ఎస్జిటి టీచర్లకు లకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి ఖచ్చితంగా వారికి ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా మద్దతు ప్రకటిస్తున్న టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మా రావు మాట్లాడుతూ అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటారని సమస్యల పట్ల పోరాటం చేస్తారని, వాటిని



సాధించుకునే క్రమంలో ఉపాధ్యాయుల పక్షపాతిగా వ్యవహరిస్తారన్నారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొంగోటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి పూర్వ జిల్లా అధ్యక్షులు జే. రామ్ చంద్రం, ముత్యాలు, టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు టిపిటిఎఫ్ సీనియర్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, రాష్ట్ర కౌన్సిలర్ నజీరోద్దీన్, రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ మెదక్ మండల అధ్యక్షుడు పిండి నాగ రాజు, ప్రధాన కార్యదర్శి పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి**

**చేర్యాల, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి అన్నారు. గురువారం మండల పరిధిలోని కడవెరుగు గ్రామంలో మండల అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు శెట్టి పుష్ప తో కల్సి కళావతి కడవెరుగు గ్రామంలో మహిళ విభాగం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి దోహద పడుతున్నాయన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. నూతన మహిళా కమిటీ అధ్యక్షురాలుగా ఇప్పల రజిత, ఉపాధ్యక్షురాలు పిట్టల కనకవ్వ, కార్యదర్శి కొమ్ముల బాలమణి, గ్రామ బూత్ అధ్యక్షురాలు పాముకుంట వసంత, కార్యవర్గ సభ్యులు పిల్లి ఉపేంద్ర, దొడ్డి మంజుల, పిట్టల కనుకవ్వ, కొమ్ముల లలిత, గుజ్జు బుధమ్మ ఎన్నికయ్యారు



# బాలికల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి : జిల్లా కలెక్టర్ మనో చౌదరి



**నంగునూరు ఫిబ్రవరి 20 జనం సాక్షి :** బాలికల వసతి గృహాలలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలోని షెడ్యూల్ కులాల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో బాలికల డార్మెటరీ, వంటగది స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట సరుకుల సరఫరా ఎలా ఉందని ఆరా తీశారు. ఏదైనా ఇబ్బంది ఉంటే తెలియజేయాలని అన్నారు. మెనూ ప్రకారం అల్పాహారం వండేందుకు అవసరమైన వంట పాత్రల కొరత ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్ని ఎస్సీ హాస్టల్లలో పరిశీలించి వాటి కొనుగోలు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా ఇంచార్జి ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి హమీద్ ను ఆదేశించారు. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనంతో పాటు స్నాక్స్ ఖచ్చితంగా అందించాలని సూచించారు. స్నానపు గదులకు తలుపులు సరిగా లేకపోవడంతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాధవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల వసతి గృహాల్లో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే కొత్త డోర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప ఉన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన భవజ్ఞ



**చిలప్‌చెడ్ (జనంసాక్షి) :** ఉష్ను కే లో ఇండియా రాష్ట్ర స్థాయి పోటీలో గోల్డ్ మెడల్ సాధించడం హర్షించదగ్గ విషయమని విద్యార్థి స్థాయి నుంచి క్రీడల్లో రాణించడం వలన భవిష్యత్తులో ఉన్నత విజయాలు సాధిస్తారని ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ గౌడ్ చిన్నారి భవజ్ఞను అభినందించారు. మండలంలోని జగ్గంపేట గ్రామ శివారులో గల నవ భారతి మాడల్ స్కూల్ లో నాలుగవ తరగతి చదువుతున్న నీరుడి భవజ్ఞ గత రెండు రోజులుగా అదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల ఇందిరా ప్రియదర్శిని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉష్ను రాష్ట్రస్థాయి కే లో ఇండియా టోర్నమెంట్లో అండర్ 12 మైనస్ 30 కేజీ విభాగంలో సుమారు 9 జిల్లాలతో పోటీపడి చిన్నారి భవజ్ఞ బంగారు పథకాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం భవజ్ఞను ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయ బృందం మెడల్ సర్టిఫికెట్ అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ నిరంజన్, దేవి, సమ్రీన్, గంగవేణి, సరోజ, భవాని, శిరీష, శరీఫా, భువనేశ్వరి, శిరీష, భవాని, నాగరాణి విద్యార్థులు పాల్గొన్నారు

# టీచర్ల హక్కుల కోసం..
# శాసనమండలిలో గొంతుకనవుతా..!

- దక్కాల్సిన ప్రతి సౌకర్యంపైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా
- పెండింగ్, డిమాండ్లపైనా నిత్యం నిలదీస్తా..
- నన్ను నమ్మి ఒక్క ఛాన్సివ్వండి : మల్క కొమురన్న విజ్ఞప్తి



*సమాజాన్ని తీర్చిదిద్దే విలువైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలన్నీ తనకు తెలుసునని, చాక్ పీస్ మొదలు బ్లాక్ బోర్డు దాకా.. మంచినీళ్ల నుంచి మరుగుదొడ్లదాకా ఎదుర్కొనే ప్రతి సమస్య మీద అవగాహన ఉందని కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. టీచర్లకు హక్కుగా రావాల్సిన వసతులపై, ఏళ్ల తరబడి ఉన్న సమస్యలపై బరాబర్ శాసన మండలిలో గొంతెత్తుతానని ఘంటాపథంగా చెప్పారు. సమయాభావం వల్ల ప్రతి ఒక్కరి దగ్గరికి రాలేకపోతున్నానని, పెద్ద మనసుతో అర్థం చేసుకొని తనను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని సవినయంగా విన్నవించారు. ఈ సందర్భంగా గురువారం ఓ ప్రకటనలో తన విజ్ఞప్తిని తెలియజేశారు.*

**కరీంనగర్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :**

'ఒక ఉపాధ్యాయుడిగా మీ బోధన పద్ధతి, విద్యార్థులను మీరు తీర్చిదిద్దే తీరు అద్భుతం. కష్టపడి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన మీరు.. పేద పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం మీ విద్యుక్తధర్మాన్ని చక్కగా నిర్వర్తిస్తున్నారు. మీ కృషి అనిర్వచనీయం. అభినందనీయం" అని టీచర్లను ఉద్దేశించి పేర్కొన్నారు. తానూ పెద్దపల్లి జిల్లా మారుమూల పల్లె బంధంపల్లిలోని వ్యవసాయ నిరుపేద కుటుంబంలో పుట్టినట్టు, నాన్నతోపాటు ఎవుసానికి ఆసరవుతూనే, అప్పన్నపేట సర్కారు బడి చెట్ల కింద సదువుకున్నట్టు తెలిపారు. ఇంటర్ కరీంనగర్ లో, ఉస్మానియా యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ చేసి తర్వాత పల్లవి విద్యాసంస్థలను స్థాపించినట్లు పేర్కొన్నారు. "30 ఏండ్ల నుంచి వేలాది మంది పిల్లలకు సదువు నేర్పుతున్న. చాక్ పీస్ కాన్నుంచి బ్లాక్బోర్డ్ దాకా.. మంచినీళ్ల కాన్నుంచి మరుగుదొడ్ల దాకా బడిలో ఉండే సౌలత్ లు, టీచర్ల కష్టం విలువ నాకు తెలుసు. ఒక ఉపాధ్యాయుడిగా సర్కారు నుంచి బరాబర్ హక్కుగా రావాల్సిన డీఏలు, పీఆర్సీ, ఇతర బకాయిలపై మండలిలో గొంతెత్తుతా" అని ప్రకటనలో పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు, జీవో 317, స్పౌజ్ బాధిత టీచర్ల సమస్యల పరిష్కారం, కేజీబీవీ– యూఆర్ఎస్ టీచర్ల రెగ్యులరైజేషన్, పేస్కేల్ అమలు, మోడల్ స్కూలు టీచర్లకు 010 పద్దు కింద వేతనాలు, గురుకులాలకు సరైన టైమింగ్, పెండింగ్లోని మీ బకాయిల విడుదల సహా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలపై సర్కారుతో కొట్లాడేందుకు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా అందరి ముందుకు వస్తున్నానని తెలిపిన కొమురయ్య.. ఈ నెల 27న జరిగే పోలింగ్ లో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమయాభావం వల్ల కొందరి దగ్గరకు రాలేకపోతున్నానని, అన్యదా భావించకుండా టీచర్ల సంపూర్ణ మద్దతు తెలుపుతారని ఆశిస్తున్నానని తన ప్రకటనలో కోరారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని పది గొర్రెలు మృతి

### గొర్రెల కాపరికి గాయాలు

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (జనం సాక్షి ):** గుర్తుతెలియని కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో 10 గొర్రెలు మృతిచెందగా, ఒక వ్యక్తి కాలు విరిగిన దుర్ఘటన మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం పోతన్ శెట్టి పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ మండలం దాయరా ప్రాంతానికి చెందిన వెంకయ్య, అతని బంధువైన కురుమ శ్రీశైలం గొర్రెల మందను తోలుకొని చిన్న ఘన్పూర్ వైపు నుంచి మెదక్ వెళ్తుండగా పోతంశెట్టిపల్లి – కిష్టాపూర్ సమీపంలోని నాగరాజు గౌడ్ కోళ్ల ఫారం ముందు గల ఎన్ హెచ్ 765 డి రోడ్డుపైన అదే సమయంలో వారి వెనకాల హైదరాబాద్ వైపు నుండి వస్తున్న ఏదో గుర్తుతెలియని కారు, డ్రైవర్ తన కారును అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి వెనుక నుండి వెంకయ్యకు టక్కరిచ్చి గొర్ల పైకి దూసుకెళ్లింది. వెంకయ్యకు ఎడమ కాలుపై రక్త గాయం కాగా, 10 గొర్రెలు అక్కడికక్కడే చనిపోయినాయి. కొన్ని గొర్రెలకు స్వల్ప గాయాలు అయ్యాయి. కొల్చారం ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా వుండాలి

### మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్

**రాయికొడు, ఫిబ్రవరి 20 (జనం సాక్షి )** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ స్పష్టం చేశారు. గురువారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా గ్రామ శివారులోని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా పెద్దలు శాలువా పూలమాలతో అతితులందరికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు విట్టల్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్లు అందరిని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందే విధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అంజు, మాజీ సర్పంచ్ గంప చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహబూబ్ పటేల్, సీనియర్ నాయకులు కాశీ బసవరాజ్ పటేల్, సొసైటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, మాణిక్యం, సలీం, అసద్ పటేల్, రాజిరెడ్డి, అశోక్ చారి, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నక్క వాగు నుండి అక్రమంగా ఇసుక

### రెండు ట్రాక్టర్లు, మూడు బైకులు, హిటాచి వాహనం స్వాధీనం : ఎస్సై రవీందర్





**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 20( జనం సాక్షి) :** సంగారెడ్డి మండలం పరిధిలోని బ్యాతోల్ గ్రామ శివారులో గల నక్క వాగులో గురువారం బ్యాతోల్ తాండాకు చెందిన వ్యక్తులు అక్రమంగా ఇసుక తయారు చేస్తున్నట్లు సమాచారం మేరకు తనిఖీలు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ తెలిపారు. గురువారం నమ్మదగిన సమాచారం మేరకు ఆకస్మిక తనిఖీ నిర్వహించి అక్రమంగా ఇసుక తయారు చేస్తున్న 2 ట్రాక్టర్లు, 1 హిటాచి వాహనం, 3 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులు తప్పించుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ తయారీ, సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీసీ స్టడీ సర్కిల్ నందు జాబ్ మేళా

## జిల్లా ఉపాధి కల్పన అధికారి డాక్టర్ ప్రియాంక

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 20 జనం సాక్షి** : గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ, ఉపాధి కల్పించుటకు ఈనెల 22 వ తేదీన ఉదయం 11.00 గం. లకు బిసి స్టడీ సర్కిల్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ యం.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సం.ల వయస్సు ఉండి విద్యార్హత ఎస్ ఎస్ సి, ఇంటర్, ఐటిఐ ఎలక్ట్రీషియన్ డిప్లమా, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండవలెనన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనతంరం హైదరాబాద్ , కర్నూల్ , గద్వాల్ జిల్లాల నందు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రథం ఫౌండేషన్ గద్వాల నందు ఫోర్ వీలర్, హోటల్ మేనేజ్మెంట్, నర్సింగ్, డేటా ఎంట్రీ, షోరూం హోస్ట్ లతో పాటు నవభారత్ ఫర్టిలైజర్స్ మార్కెటింగ్ లో అబ్బాయిలకు మాత్రమే , ఎల్ అండ్ టి కంపెనీ మైక్రో ఫైనాన్స్ మార్కెటింగ్, కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడునని ఆమె తెలిపారు. ఇతర వివరములకు సెల్ నెంబర్ 9948570242, 6303430789 సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# స్వంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

## ప్రయాణికులకు భరోసానిచ్చిన ద్యాప నిఖిల్ రెడ్డి



**ఊర్కొండ ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** : మండలంలో ఎక్కడ సమస్యలున్న ఎవరన్నా కష్టకాలంలో బాధపడుతున్న నేనున్నానని భరోసా కల్పిస్తూ మరోసారి తన సేవా గుణాన్ని చాటుకున్నారు మాదారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాపా నిఖిల్ రెడ్డి. మండలంలోని రాచాల పల్లి-మాధారం మట్టి రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. బస్సులు రాక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బీటీ రోడ్డు మంజూరు అయిన టెండర్ల దశ మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. దాంతో ప్రయాణికులు మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా నేనున్నానంటూ భరోసా కల్పించి రోడ్డు మరమ్మతులు తన స్వంత నిధులతో చేపట్టారు. అడిగిన వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి



బస్సుల రవాణా సౌకర్యం కల్పించడంలో ముందుకు వచ్చిన నిఖిల్ రెడ్డికి ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ...మన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఈ రోడ్డును బీ టీ రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు చేయించారు. అవి టెండరు దశలో ఉంది. కావున అప్పటివరకు రవాణా సౌకర్యం మెరుగు పరచడానికి తనవంతు కృషి చేశానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



**అచ్చంపేట ఫిబ్రవరి 20 జనంసాక్షి** : మండల పరిధిలోని నడింపల్లి కస్తూర్బా పాఠశాలను గురువారం తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్,అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ యాదయ్య విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని ఎస్ఓ కుసుమ కు సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజా కూరగాయలనే వాడాలని చికెన్ గుడ్లు తగ్గించాలని తెలిపారు. అనంతరం వంటగది లో కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వాటితో పాటు సహా పంక్తి భోజనాన్ని చేశారు. అనంతరం స్టోర్ రూమ్, లోని నిల్వచేసిన సరుకులు ఎక్స్పైర్ డేట్ లను పరిశీలించారు బాత్ రూమ్స్ రోజువారీగా శుభ్రం చేయాలని పనివారాలను ఆదేశించారు. అనంతరం ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీటిని పొదుపు చేయాల్సిన ఆవశ్యకత ఏఏ మార్గాల ద్వారా నీటిని పొదుపు చేయవచ్చు అనే అంశంపై విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ కుసుమకుమారి ఆర్ డి టి సంస్థ ప్రతినిధులు ఆంజనేయులు రవీందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ చేస్తే సీజ్ చేస్తాం

## జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో న్యూస్, ఫిబ్రవరి 20(జనంసాక్షి)**: నాగర్ కర్నూల్ జిల్లాలో శనివారం నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ తెలియజేయడం జరిగింది. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపే వారి యొక్క వాహనాలను , మైనర్ డ్రైవింగ్ చేసే వారి యొక్క వాహనాలను మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారి యొక్క వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మైనర్ అయిన బాలురకు వాహనాలను ఇవ్వరాదని మైనర్ బాలురకు వాహనాలు ఇస్తే యజమాని పైన కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తాం అని తెలిపారు.అలాగే నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాహనాలని నెంబర్ ప్లేట్లు పెట్టుకోవాలని సూచించారు , డ్రింక్ చేసి వాహనాలు నడప రాదని డ్రింక్ చేసి వాహనాలు నడిపితే జరగరానిది ఏమైనా జరిగితే మన కుటుంబం రోడ్డు బారిన పడుతుందని కుటుంబ సభ్యులను పరిగణలోకి తీసుకొని డ్రింక్ చేసి వాహనాలు నడపరాదని జిల్లా ఎస్పీ సూచించారు.

# మల్క కొమురయ్యకే మా ఓటు : టీఎస్టీసీఈఏ



**కరీంనగర్, ఫిబ్రవరి 20(జనంసాక్షి)**: కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్యేకే తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుంటామని టీఎస్టీసీఈఏ ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్‌లో అధ్యాపకులతో తెలంగాణ స్కూల్స్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీఎస్టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని.సంతోష్ కుమార్ కలిసి మాట్లాడారు. అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మల్క కొమరయ్యకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కచ్చితంగా తామూ వారికే ఓటు వేస్తామని అధ్యాపకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.







# నిర్మల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



**నిర్మల్, ఫిబ్రవరి 20(జనంసాక్షి)**: ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్మల్ పట్టణంలో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు అంజి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ చంద్రశేఖర్ తివారి తెలంగాణ సంఘటన మంత్రి బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఎలేటి మహేశ్వర్ రెడ్డి నిర్మల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ముధోల్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే గోడెం నగేష్, అదిలాబాద్ ఎంపీ మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, అదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యులు పచ్చీసు ప్రభారీలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**కొమురవెల్లి (జనంసాక్షి)** : కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి పరీక్ష ప్యాడ్లు అందజేశాడు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కొమురవెల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 11,116ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 5116 అందజేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గజ్జె వెంకటేష్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల గ్రంథాలయాలకు పుస్తకాల పంపిణీ



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 20 జనం సాక్షి** : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రంథాలయాలకు గురువారము పుస్తకాల పంపిణీ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని 9 మండల కేంద్రాలలో గల శాఖ గ్రంథాలయాలకు, జనరల్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ లు, వివిధ మండలాల్లో విధులు నిర్వహిస్తున్నటువంటి పార్ట్ టైం వర్కర్స్, స్వీపర్ కు అందజేయడం జరిగిందని నీలి శ్రీనివాస్ తెలిపారు.

# రూ.4.50 కోట్ల విలువ గల పల్లాడియం కార్బన్ స్వాధీనం




గ్రామానికి చెందిన అల్లం సాంబశివుడు ప్రస్తుతం హైదరాబాదులోని సూరారంలో నివాసం, ఎ2 గా మహారాష్ట్ర పూణేలోని దౌండ తాలూకా దేవల్గవ్గడ గ్రామానికి చెందిన ప్రసాద్ సాహెబ్ షిటోలే (24) ఎ 3 గా మహారాష్ట్ర పూణే జిల్లా అవన్ నగర్, పటాస్ గ్రామానికి చెందిన ఆదిత్య అంకుష్ ( 23) ఎ 9 గా సదాశివపేటలోని యావపూర్ గ్రామానికి చెందిన తమ్మ ముక్కంటి రెడ్డి(47), ఎ 10 గా ఆంధ్రప్రదేశ్ కు చెందిన అమలాపురం మండలం తాండవపల్లి గ్రామానికి చెందిన మట్టా కుటుంబ రావు (46), ఎ 11 గా గుంటూరు జిల్లా తెనాలి మండలం కొల్కలూరు గ్రామానికి చెందిన గుమ్మడి శ్రీనివాస్ రావు ( 47 ), వివరాలలోకి వెళ్లితే..

నేరస్థుడు సాంబశివుడు వివిధ ఫార్మా కంపెనీలో పని చేయడం వలన అతనికి పల్లాడియం కార్బన్ యొక్క విలువ గురించి పూర్తి అవగాహన ఉందన్నారు . నేరస్థుడు దానిని ఆధారంగా చేసుకుని తప్పుడు మార్గంలో అక్రమంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో గతంలో అతను పూణేలో ఫార్మా కంపెనీలో పనిచేసేటప్పుడు అక్కడ అతనితో పని చేస్తున్నా ప్రసాద్ మరియు అన్మోల్ జగ్గే అలియాస్ రాజుతో పరిచయం చేసుకొని, ఫార్మా కంపెనీలో పల్లాడియం కార్బన్ ను దొంగతనం చేసి తీసుకురావలసిందిగా ఆదేశించారని తెలిపారు. దానిని అమ్మగా వచ్చిన డబ్బులను సమానంగా పంచుకుందాం అని చెప్పి, నేరస్తుడు సాంబశివుడు పూణేలో లో పని మానేసి తిరిగి హైదరాబాద్ వచ్చి పల్లాడియం కార్బన్ లభించే ఫార్మా కంపెనీల గురించి తెలుసుకుంటూ అక్కడ పనిచేస్తున్న స్టోర్ సిబ్బందికి డబ్బులు ఆశ చూపెట్టి అట్టి కంపెనీ యొక్క మెటీరియల్ గురించి పూర్తి సమాచారం తీసుకొని ప్రసాద్ టీం లేదా అమోల్ జాగడే టీంకు తెలియజేస్తుండేవాడని ఎస్పీ వివరించారు. 2023లో నేరస్తుడు సాంబశివుడు అమోల్ జాగడే అలియాస్ రాజు, అతని గ్యాంగ్ సభ్యులు గుమ్మడిదల పోలీసు స్టేషన్, బొంతపల్లిలో గల న్యూల్యాండ్ కంపెనీలో సుమారు 35 కేజీల పల్లాడియం కార్బన్ దొంగతనం చేశారని, 2024 నవంబర్ లో అమోల్ జాగడే అలియాస్ రాజు గ్యాంగ్ బొల్లారంలో గల రాంప్యాక్స్ కంపెనీలో సుమారు 8 కిలోల పల్లాడియం కార్బన్ దొంగతనం చేశారని, 2024 డిసెంబర్ లో ప్రసాద్ మరియు అతని గ్యాంగ్ సభ్యులు ఎ -2 నుండి ఎ -8 బీదర్ లోని సాయి లైఫ్ సైన్సెస్ లో సుమారు 15 నుండి 17 కిలోల కెమికల్ పౌడర్ దొంగతనం చేశారని, ఆదేవిధంగా 20 రోజుల క్రితం సాంబశివుడు సదాశివపేట పోలీసు స్టేషన్ పరిదిలో యావాపూర్ గ్రామంలో గల అరీన్ లైఫ్ సైన్సెస్ యూనిట్-3 గురించి తెలుసుకొని అతని ప్రణాళిక ప్రకారం ఇట్టి కంపెనీకి వచ్చి స్టోర్ మేనేజర్ అయిన ముక్కంటి రెడ్డి ని కలిసి అతనికి డబ్బుల ఆశ చూపి మెటీరియల్ యొక్క పూర్తి వివరాలు తెలుసుకొని ప్రసాద్ కు చెప్పగా ఈనెల 8న రాత్రి ప్రసాద్ మరియు అతని గ్యాంగ్ సభ్యులు ఎ -2 నుండి ఎ -8 కంపెనీ నుండి సుమారు 120 కిలోలు పల్లాడియం కార్బన్ దొంగలించినట్లు విచారణలో తేలిందని, దీని విలువ మొత్తం సుమరు 4.5 కోట్లు ఉంటుందని ఎస్పీ రూపేష్ వివరించారు.

**పరిశ్రమలలో సెక్యూరిటీని పెంచండి**

సంగారెడ్డి జిల్లాలో ఉన్న వివిధ రకాల పరిశ్రమ యాజమాన్యాలు పరిశ్రమల, ఉద్యోగుల భద్రత దృష్ట్యా సెక్యూరిటీని పెంచాలని, సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగుల పూర్తి వివరాలను కలిగి ఉండాలని, గుర్తింపులేని, నేరాలకు పాల్పడిన వారిని ఉద్యోగులుగా తీసుకోరాదని అన్నారు. తమ కంపెనీలలో నిలువ ఉన్న సరుకును తరుచూ ఆడిట్ చేస్తూ అప్డేట్ గా ఉండాలని సూచించారు. కంపెనీ, ఉద్యోగుల భద్రతకు కట్టుబడి ఉండాలని సూచిస్తూ ఎలాంటి నేరాలు జరిగిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కేసు చేదనలో కృషి చేసిన సదాశివపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, సిసియస్, ఇన్స్పెక్టర్ శివ కుమార్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్, పి.రాము నాయుడు ఇన్స్పెక్టర్, ఎస్ఐ శ్రీకాంత్, కొండాపూర్ ఎస్ఐ హరి శంకర్ గౌడ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించి, రివార్డులు ప్రకటించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ నందు జిల్లా జిల్లా అదనపు ఎస్పీ శ్రీ సంజీవరావు, సత్తయ్య గౌడ్ డి.ఎస్.పి సంగారెడ్డి, మహేష్ గౌడ్ ఇన్స్పెక్టర్ సదాశివపేట పిఎస్ వి.శివకుమార్ ఇన్స్పెక్టర్ సిసిఎస్ సంగారెడ్డి, పి రాము నాయుడు ఇన్స్పెక్టర్ సిసిఎస్ సంగారెడ్డి, కె.శ్రీకాంత్ ఎస్ఐ, సిసిఎస్ సంగారెడ్డి మరియు సదాశివపేట సిబ్బంది, శ్రీ రామకృష్ణ, హెచ్ సి , కానిస్టేబుల్ గణపతి రావు, వెంకటేశం, అమానుల్లా, హెచ్ జి వీరేశం, సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రెక్య, కానిస్టేబుళ్లు మతిన్, శశి, అన్వర్, సలీం, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, మోహన్, సతీష్, ఆసిఫ్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ కేసు చేదించిన సిబ్బందిని అభినందించినారు.

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 20 జనం సాక్షి :** పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం గట్టు మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో పదవ తరగతి యాక్షన్ ప్లాన్ పై గద్వాల నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రధానోపాధ్యాయులు,విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాలవారీగా విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం చేపడుతున్న యాక్షన్ ప్లాన్,తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతేడాది పదవ తరగతి పరీక్షల్లో జిల్లా 32వ స్థానంలో నిలిచిందని,ఈసారి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.గట్టు, కేటీదొడ్డి మండలాలు వెనుకబాటుదనపు భావనను తొలగించి, పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని, అక్షరాస్యత శాతం పెంచేందుకు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని అన్నారు. పరీక్షలకు ఒక నెల మాత్రమే మిగిలి ఉన్నందున, విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, రోజు వారి ప్రగతిని సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రిపరేషన్ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను అధ్యయనం చేయించాలన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి 10/10 జి పి ఎ లక్ష్యంగా శిక్షణ ఇచ్చి, వారిని రోల్ మోడల్గా తీర్చిదిద్దాలని, ఉత్తమ ప్రతిభ చూపిన వారికి తెలంగాణ అవతరణ దినోత్సవం లేదా స్వాతంత్ర్య దినోత్సవం,రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా యంత్రాంగం బహుమతులు అందజేస్తుందని తెలిపారు. విద్యలో వెనుకబడి ఉన్న విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు పాఠశాలలకు సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా సమావేశమై, పదవ తరగతి పరీక్షల ప్రాముఖ్యత, విద్య యొక్క విలువను వారికి వివరించాలని ఆదేశించారు. ఈ చివరి నెలలో ఎవరూ గైర్హాజరు కాకూడదని, చదువు మధ్యలో నిలిపివేయకూడదని తెలిపారు. గైర్హాజరయ్యే లేదా చదువు మానేసిన విద్యార్థుల జాబితాను అందజేయాలని సూచించారు. డి.సి.పి.ఓ.తో ఫీల్డ్ విజిట్ నిర్వహించి, ప్రతి విద్యార్థి తరగతులలో హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉపాధ్యాయుల కొరతను డిఎస్సీ,విద్యా వాలంటీర్ల ద్వారా నియమించడం జరిగిందన్నారు. పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత,భోజనాల నిర్వహణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ వర్క్లను పరిశీలించి, వాటిని ప్రశంసిస్తూ విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు డి.ఈ.ఓ అబ్దుల్ గని, స్పెషల్ ఆఫీసర్స్ గోవిందయ్య, షకీలా భాను, సంగీత లక్ష్మి, వెంకటేశ్వర్లు,ప్రియాంక, అక్బర్ భాషా,ఎంపీడీఓ చెన్నయ్య,అన్ని మండలాల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలు

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ**



**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 20 జనంసాక్షి :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పి.జె.పి క్యాంప్ నందు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ముందుగా హెూమ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే,అడిషనల్ కలెక్టర్.కె.టి దొడ్డి ఎస్టీ గురుకుల పాఠశాల అమ్మాయిలు బంజార సంప్రదాయ వస్త్రాలను తొడిగించి సంప్రదాయ బద్దంగా నృత్యలను ప్రదర్శించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజార సోదరులకు,బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు బంజార సమాజపు ఆశాజ్యోతి సేవాలాల్ మహారాజ్ అని బంజారాలకు అహింస సిద్ధాంతన్ని నేర్పిన మహాత్ముడు అంటూ కొనియాడారు.గతంలో గద్వాల ప్రాంతంలో తాండాలను ఏ నాయకులు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు.కేవలం ఓట్లు వేసే యంత్రాలకు మాత్రమే ఉపయోగించుకున్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు నుండి తాండాల అభివృద్ధి కొరకు సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు గ్రామాలలో కమ్యూనిటీ హాళ్లు,విద్యార్థులు చదువుకోవాలని ఉద్దేశంతో గురుకుల పాఠశాలలను ముఖ్యమంత్రి సహకారంతో తాండాల అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేశానన్నారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ మూఢ నమ్మకాలతో జంతు బలికి వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశాడని వారి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను తాండాలోని ప్రజలకు అందే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# అమనగల్ రైతు దీక్షపై అవగాహనా రాహిత్యం



**కల్వకుర్తి ఫిబ్రవరి 20(జనం సాక్షి ) :** ఆమనగల్లో రెండు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన రైతు దీక్ష మీద కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ అవగాహన లేకుండా మాట్లాడినట్లు కల్వకుర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్ అన్నారు. కనీస పరిజ్ఞానం లేకుండా కేటీఆర్ రైతు దీక్ష పై మాట్లాడుతూ రైతుల కాంగ్రెస్ పాలనలో హాయిగా వున్నారని మాట్లాడారని గ్రామాల్లో వాకబు చేస్తావా లేదా పాల సెంటర్ వద్ద అడుగుతావా బ్యాంక్ దగ్గర నిలబడుతావా ఒక గంట సమయం ఉంటే నీకు అర్థం అయితది రైతుల ఆవేదన అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్ బాలాజీ సింగ్ మీద మండిపడ్డారు.2 లక్షల రుణమాఫీ ఎంత మంది కి అయ్యిందో మీరు చెబుతున్న భరోసా ఎంత మందికి పడిందో పాల బిల్లు 5 ఎందుకు ఆగినయ్ అధికారంలో వున్నరు కదా మీకు లెక్కలు తెలవకపోతే ఏఈఓ లను ఏవోలను అడిగి తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడి అబాసు పాలు కావొద్దు అని అన్నారు. పార్టీలో మెప్పు పొందాలనే ని తాపత్రయం అని రైతుల దగ్గర వున్న పేరు కూడా పోతుంది అని ఇప్పటికైనా వాస్తవాలు మాట్లాడేది నేర్చుకోండి అని విజయ్ గౌడ్ బాలాజీ సింగ్ మీద ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజి యాదవ్ ,గుండ్య నాయక్, యాదయ్య గౌడ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డికోపుల ఎల్లమ్మ దేవత పెద్ద పండుగ వేడుకలు



పెద్దకొత్తపల్లి/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండల కేంద్రంలో తెలుగు మత్స్య కారులకు చెందిన గడ్డికోపుల ఎల్లమ్మ దేవస్థానంలో ఏడు రోజులపాటు జరుగనున్న శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవత పండుగ వేడుకలు బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఎల్లమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం కోసం ఆలయం నిర్వాహకులు ఆలయంతో పాటు మేయిన్ రోడ్డు బస్ స్టాండ్ నుండి దేవాలయం వరకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారు భక్తులకు ఏడు రోజుల పాటు దర్శనమిస్తుంది. ఏడు రోజుల వేడుకల్లో భాగంగా బుధవారం మొదలుకొని మంగళవారం వరకు మొదటి రోజు మైలలు, అమ్మవారు గంగకు వెళ్ళుట,రెండవ రోజు పుట్టకు ధని,అమ్మవారి గంగాస్నానం,మూడవ రోజు ఎల్లమ్మ కళ్యాణం, నాల్గవ రోజు వారిగంటి రాజు కథ,ఐదవ రోజు ఎల్లమ్మ దేవత కొట్నం,ఆరవ రోజు గల్లకు వెళ్ళుట,ఏడవ రోజు ఎల్లమ్మ దేవత పెద్ద పటాలు వంటి వేడుకలు కొనసాగుతాయని నిర్వహకులు తెలిపారు. ఏడవ రోజు మంగళవారం ఆలయం ఆవరణలో గడ్డికోపుల గోత్రానికి చెందిన సుమారు 410 కుటుంబాలు సతీసమేతంగా పిల్లలతో కలిసి భక్తిశ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ అమ్మవారిని కొలుస్తూ పెద్ద బండారు వేసుకొని అనంతరం కొత్త దుస్తులు ధరించి కొబ్బరికాయలు కొడుతారు. ఈ ఏడు రోజులపాటు జరిగే వేడుకలను తిలకించేందుకు ఇతర కులస్తులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం. ఈ పండుగలకు వేరే ఊరు నుండి వచ్చే భక్తులకు ఏడు రోజులుగా అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహిస్తారు.

## మల్లయ్యస్వామి విగ్రహంకు విరాళం



**నారాయణపేట, ఫిబ్రవరి 20 (జనం సాక్షి) :** నారాయణపేట మండలం, పేరపళ్ళ గ్రామ శివారులోని మల్లయ్యస్వామి ఆలయంలో కురుమల ఆరాధ్యదైవమైన మల్లయ్యస్వామి విగ్రహం కొరకు అదే గ్రామానికి చెందిన భద్రాద్రి రామయ్య పౌండేషన్ సభ్యులైన పిల్లికండ్ల జయశ్రీ, వెంకట్రాములు దంపతులు రూ. 21,116 చెక్కును ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. దీంతో ఆలయ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ అధ్యక్షుడు రామకృష్ణ,సాయన్న, కృష్ణవాసు, రాములు,ఆశప్ప, సాయిలు, మొగులప్ప, బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కళ నెరవేరింది.. న్యాయం గెలిచింది

### ఈ గెలుపు ప్రజల గెలుపు : ఎమ్మెల్యే

**మల్దకల్ ఫిబ్రవరి20(జనంసాక్షి) :** ఎన్నో ఏళ్ళుగా దశాబ్దాల కాలం నుండి మల్దకల్ మండల బస్టాండ్ స్థలంఎన్నో రోజులుగా కోర్టులో ఉండడంతో ఈనెల19న న్యాయస్థానంలో ప్రభుత్వ స్థలమైన వాటికి న్యాయం స్థానంలో ప్రజల ఆస్తిగా గుర్తించి బస్టాండ్ తీర్పు రావడంతో న్యాయం గెలిచిన సందర్భంగా గురువారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి మల్దకల్ స్టేజ్ దగ్గర నుండి స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం



వరకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్దకల్ మండలం గ్రామంలో బస్టాండ్ స్థలమును కొంతమంది కబ్జా కోరలు కబ్జా చేయడంతో న్యాయస్థానానికి ఆశ్రయించిన ప్రజలకు నిన్న న్యాయస్థానంలో న్యాయమైన తీర్పు రావడంతో ప్రజలందరికీ దశాబ్దాల



కల సాకారం నెరవేరిందన్నారు. బస్టాండ్ ను ఉండడం వల్ల గ్రామంలో నూతన షాపింగ్ మాల్ కూడా ఏర్పాటు కావడం జరిగింది. మండలం అభివృద్ధికి కావడానికి అవకాశం ఉన్నది. బస్టాండులో వ్యాపారం వాణిజ్య సంస్థలు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది విధంగా ప్రభుత్వం తరఫున నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర రెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి,సత్యరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రహ్లాద రావు,నాయకులు చక్రంరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,తూంకృష్ణ రెడ్డి,రమేష్ రెడ్డి,నరసింహ రెడ్డి, వెంకటన్న, యాకోబు, నర్సింహులు,లక్ష్మన్న,నరేందర్,మధు,రాముడు,సవార న్న, అజయ్,పరుశురాముడు, తిమ్మరాజు, ప్రభాకర్, బద్రి, మహేష్ కిరణ్, నాగేంద్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు తిమ్మప్ప నాయకులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

### ప్రజా పాలన ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

**వీపనగండ్ల, ఫిబ్రవరి 21 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతి మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం పర్యటించి వివిధ మండల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన 25 లక్షల రూపాయలను కాలనీలో మురుగు కాలువల డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా కస్తూర్బా పాఠశాలలో వివిధ పనుల కోసం మంజూరైన 15 లక్షల రూపాయలను పాఠశాల అభివృద్ధి కోసం ఉపయోగించాలని తెలిపారు. సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇటీవల మంజూరు చేయించిన అంబులెన్స్ ను జెండా ఊపి ప్రారంభించారు. మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్





ప్రియాంక లను ఆసుపత్రిలో చికిత్స ఏ విధంగా చేస్తున్నారని, ఆసుపత్రి సిబ్బంది కొరత ఏమైనా ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సేవ చేయడానికి ఎలాంటి అవసరం వెంటనే నాకు తెలియజేయాలని ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదని మంత్రి అన్నారు. అదేవిధంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు భోజన శాల అవసరం ఉందని మంత్రిని విద్యార్థులు కోరగా స్పందించిన మంత్రి త్వరలోనే భోజనశాల నిర్మిస్తామని తెలిపారు. కస్తూర్బా పాఠశాల సిబ్బంది మంత్రి జూపల్లి కృష్ణారావు ను శాలువా తో సన్మానించారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజా పాలన ప్రభుత్వంలో రైతుల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉందని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, అర్హులైన ప్రతి ఒక్క రైతుకు అందుతాయని తెలిపారు. గత బి ఆర్ స్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. పరీక్షలు అంటే భయపడాల్సిన అవసరం లేదని ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ప్రణాళిక ప్రకారం చదివితే ఫలితం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, కావలి మహేష్, గోపి, భరత్ రెడ్డి, వల్లభాపురం నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, యాదయ్య తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీశైల క్షేత్రానికి బయలుదేరిన శివ స్వాములు

**వీపనగండ్ల (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రం నుండి పుణ్యక్షేత్రమైన శ్రీశైల క్షేత్రానికి శివ స్వాములు ఇరుముడి తో పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. శివ స్వాములు 41 రోజులు ఉపవాస దీక్షతో శివ మాల ధరించి గురువారం రోజు స్థానిక ఉమా మహేశ్వర ఆలయంలో ఇరుముడి ధారణ చేశారు. భక్తిశ్రద్ధలతో శివలింగానికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. పాదయాత్రగా బయలుదేరుతున్న శివ స్వాములకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు భజంత్రీలు భజన కార్యక్రమాలు మధ్య వీడ్కోలు పలికారు. శివ స్వాములకు సహకారం అందించిన రాజకీయ నాయకులకు గ్రామ పెద్దలకు, గురు స్వాములను, శివ స్వాములు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## యూపీఎస్‌కు వ్యతిరేకంగా మార్చి 2న యుద్ధభేరిను విజయవంతం చేయాలి

**మానవపాడు, ఫిబ్రవరి 20 (జనం సాక్షి) :** సిపిఎస్, యు పి ఎస్ ను వ్యతిరేకిస్తూ.. మార్చి రెండవ తేదీన హైదరాబాద్‌లో యుద్ధభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరెడ్డి గురువారం కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో భాస్కర్ చేతుల మీదుగా గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్స్, పెన్షన్ స్కీమును యుపిఎస్ను తీసుకురావడాన్ని టి ఎస్ సి పి ఎస్ ఇ యు తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. సిపిఎస్ విధానంలో రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు పెన్షన్ 2,500 నుండి 5,000 వస్తుందని కాబట్టి.. యుపిఎస్ సిపిఎస్ విధానాలను రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణ, సురేష్,, స్థానిక పంచాయతీ సెక్రటరీలు శివ శంకర్, శ్రీధర్ రెడ్డి, మంజుల, మేరీ, నరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, జయమ్మ,నిరంజన్ రెడ్డి, ప్రభావతి, నాగరాజు, సంధ్యారాణి, రాధిక, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



**ఉర్కొండ (జనంసాక్షి :** ముచర్లపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామ నర్సరీలను సందర్శించి మొక్కల జర్మినేషన్‌ను వాటరింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాటిన ప్రతి విత్తనం మొలకెత్తే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యద ర్శులకు సూచించారు. రాంరెడ్డిపల్లిలో గతంలో మంజూరు అయిన సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ముచర్లపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి అన్ని రికార్డులు అప్డేట్ చేయుటకు ఆదేశించడం జరిగింది. అలాగే ముచర్లపల్లి యందు బి ఏ ఐ ఎఫ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకొన్న పేపర్ ప్లేట్స్ తయారు యూనిట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీఓ, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు మాజీ ఎంపీటీసీలు కలిమిచర్ల గోపాల్ గుప్తా , వెంకటేష్, ఆంజనేయులు సుజీవన్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.